# 'మత తమ నెమలలు తప్పిన...'

స్థలం—మా ఇల్లు, కాలం—ఒకరోజు ఉదయం, రెండు నిమిషాలు తక్కువ ఎనిమిది. పాత్రలు—మేమే.

వంటింటిలో అమ్మా తమ్ముడూ—బాత్ రూమ్‌లోపల పెద్దక్కయ్య, తలుపు కివతల చిన్నక్కయ్య. డ్రాయింగు రూమ్‌లో అన్నయ్య, నేనూ—....నాన్న తాత్కాలికంగా రంగంమీదనుండి మార్కెటువైపు తప్పుకుని వున్నారు.

"ఏమేవ్—ఒసేయ్—ఇదిగో...." అని నాన్న ఖాళీ సంచితో ప్రవేశించారు.

"కేక లెందుకు స్వామీ! కాయగూర లేవీ?" అంటూ అమ్మ నాన్న నెదుర్కొంది...

"ఇంకెక్కడి కూరలూ...తీరా బజారు వెళ్లి మా నీ మనీపర్సు లేదు మరి..."

"బావుంది...చాలా బావుంది...పోగొట్టుకోవడం మీ వంశానికి మారు పేరుగా, ఒక పర్సు లేమిటి...మతులే పోగొట్టుకుంటున్నారు..."

"హారినీ! నన్ను సాంతం చెప్పనీయవే..."

"ఇంకా సా...ం...త మేమిటి సాం...తం!.."

"అది కాదే నిన్న సాయంకాలం నేను ఆగళ్ల చొక్కా విడిచానా?.... ఆ చొక్కా జేబులో పర్సుంచాను ......కాని పొద్దున బజారుకెళుతూ వేసుకున్నదేమో ఈ తెల్లచొక్కా అయెనూ......"

"అయితే—?"

"పర్సు ఆ జేబులో వుందన్నమాట..."

"అమ్మాయి కమలా! నాన్న గళ్ళషర్టు జేబులో పర్సు తీసియ్యవే..."

"పెద్దక్కయ్య ఇక్కడ లేదమ్మా" అని డ్రాయింగు రూమునుంచే పలికాను నేను.

"ఏమయిందీ......" అంటూ వచ్చారు నాన్న...

"బాత్ రూమ్‌లో వుంది.... "

"చిన్నక్కయ్య ఏమయిందీ...."

"అనికూడా బాత్ రూమ్ ప్రాంతే... ద్వారాని కిటువైపే..కలదు" అన్నాడన్నయ్య....

"మీ రిద్దరూ ఇక్కడ ఏం చేస్తున్నారూ..?"

## ధూర్జటి ప్రమీలాదేవి

"నేను నాబాటనీ రికార్డు వెతుక్కుంటున్నాను...." అన్నాను.

"నీ బాటనీ రికార్డు నీ పుస్తకాల షెల్ఫులో వుండాలి. ఇక్కడి కెలా వస్తుందీ ....?"

"అక్కడ కనపడలేదు గనుకనే ఇక్కడ వెతుకుతున్నాను.."

"నీ వేమిటోయ్ ఇక్కడ అవతరించావ్...?" అని అన్నయ్యవైపు తిరిగారు, నాన్న.

"నా సైకిలుకోసం...ఏమిన్ సైకిలు పంపుకోసం చూస్తున్నా...!"

"ఇంకొనయం! సైకిలు పంపుకోసం వంటింట్లోకి వెళ్లావు కావు...హుం...ఇది ఇల్లు కాదురా...ఇల్లు కాదు..."

ఇంతలో చిన్నక్కయ్య పరుగెత్తుకొచ్చింది.

"ఏరా అన్నయ్యా...నాతర్వాత బాత్ రూమ్‌లో స్నానం చేసింది నీవ్వట్రా?"

"అవును...ఏం?"

"నా ఉంగరం తీసి అక్కడ సోపుపెట్టెలో వుంచానూ—నువ్వేమయినా చూశావా?"

"నీ సోపుపెట్టెలో చూసేంత "మిస్ ఫిలో"ని కాను నేను...సారీ!

"ఏడిశావులేవోయ్! ఉంగరంపోయి నే నేడుస్తుంటేను..."

"హుం...ఉంగరం తీసుకెళ్ళి బాత్ రూములో అందులోనూ సబ్బుతో బాటుంచుతుంటారూ? హుం ఇది ఇల్లు కాదురా ఇల్లూ" అంటూ నాన్న నిష్క్రమించారు అక్కడనుండి...

"ఏవిటండీ ఇంతకూ ఇవ్వాళకి కూరలు లేవ నేనా?"

"నా మొహాన పర్సు పడేస్తేగా?"

"రాత్రి అవర్సు నెక్కడ విడిచారూ"

'అవర్సునా? కోటుస్టాండుపై వుంచానూ'

"ఏమీ లేదు...రాత్రి పక్కింటి పిన్నిగారాగదిలో కూచున్నారని మీరటు రాక నేపోతికే?"

"అయితే ఎక్కడ విడిచానబ్బా..." అని తల గోక్కుంటున్న నాన్నగారి కాలికి ఏదో తగిలినట్లయితే క్రిందకు చూశారు...

నేలమీద ఆవాలూ, ఆవాలమీద చిన్న డబ్బా పొర్లుతున్నాయి.

"ఎంత ఆరడుగుల మనిషయినా కాని క్రింద చూచుకోక్కర్లేదూ...?"

"అయినా ఆవాలడబ్బా వలా వట్టింట్లో పెట్టమని ఎవడు చెప్పాడూ, ఆమాటకొస్తే అదేవిటి...ఇంగువపెట్టె...ఆపక్కన కంది పప్పుడబ్బా...ఇవతల మిరపకాయ పెట్టె—ఏదో కిరాణాకొట్టులా ఇవన్నీ పరుచుకు కూచున్నావేం..."

"ఈ బావిగాడేదో చేసి కావాలంటే... మొన్న మీరిచ్చిన అర్ధరూపాయి బిళ్ళ ఎక్కడో పెట్టాను...అది తీద్దామనీ" అని సాగదీసింది అమ్మ.

'హుం...డబ్బులు తీసుకెళ్ళి ఇంకెక్కడా స్థలం లేనట్టు ఆవాల్లో, ధనియాల్లో, మెంతుల్లో పెట్టుకుంది. హుం...ఇంట్లో ఇది ఇల్లు కాదురా ఇల్లు కాదు..."

"కూరగాయలు లేకపోతే మానే–కొత్త ఇక్కడనుండి కదలండి బాబూ, నేను అన్నీ సర్దుకోవాలి—"

"ఇంతకూ నా చొక్కా..."

"కమల వడగమన్నానుగా" అంది అమ్మ.

"ఏవిటమ్మా నన్ను పిలిచారట?... అంటూ అప్పుడే స్నానం ముగించి పెద్దక్క కమలగారు ప్రవేశించింది.

"మీ నాన్నగారి గళ్ళ చొక్కా ఏమయిందీ..."

"గళ్ళ చొక్కావా? ఇందాక చాకలాడికి వేశానుగా..."

ఏవిటి???" అన్నారు నాన్న ఆరున్నొక శ్రుతిలో...

"చాకలాడికి నాన్నా!...బయట హాల్లో పెద్దపెట్టెలోని బట్టలన్నీ మాసినవేగా—వాటితో బాటు నీ గళ్ళ చొక్కా వుంటే దాన్నీ పడేశాను..."

"నా గళ్ళచొక్కా ఇంతలో—మాసిన బట్టల పెట్టెలో కెలా వచ్చిందా—" అని

## కాటుక

కాటుకపొడిలో సగ భాగమంత పచ్చ కర్పూరం కలపాలన్నమాట, తర్వాత ఆ పొడినంతా వెన్నతో తడి తడిగా కలపాలి మొత్తం పొడంతా బాగా కలిసిపోయి వెన్నలా మెత్తగా సునుపుగా జిగురుగా తయారయ్యేదాకా కలపాలి. వెన్న దొరక్కపోతే ఆముదంలోనైనా కలుపుకోవచ్చు, అయితే వెన్నతో కలిపిన కాటుకే శ్రేష్ఠం. అన్నట్టూ ఈ తంతంగమంతా రాగిపళ్ళెరంలోనే జరగాలి.

ఈ కాటుకను దాచిఉంచడానికి దంతపు బరిణె కానీ, ప్లాస్టిక్ బరిణె కానీ, బరిణలా వుండేవవ్వ కానీవాడవచ్చు ఇవేవీ అందుబాటులో లేకుంటే ఏదైనా చిన్న డబ్బీ వుపయోగించుకోవచ్చు. కానీ చెక్క బరిణె మాత్రం వాడకండి ప్లాస్టిక్ బరిణెలు ఎక్కడైనా చవకగా అణా అర్ధణా మధ్య దొరుకుతున్నాయి. కాబట్టి వాటిని వాడటమే మంచిది. కంట్లో పెట్టుకునేది కాబట్టి దీంట్లో దుమ్ము పడకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలి. ★

# తమ తమ నెలవులు..

జనాంతికంగా సమస్యను విసిరారు నాన్న.

"లోపల కోటు స్టాండు మీద పెట్టలేను గనుక—" అని వివరించింది అమ్మ—

"ఇది ఇల్లు కాద్రు ఇల్ —" అనబోయిన నాన్నగారు ఆగిపోయారు. ఈసారి తప్పు తమదే గనుక—"

* * *

నా బాటనీ రికార్డు ఏమయింది?

అన్నయ్య సైకిలు పంపు డ్రాయింగు రూములోకెందుకు రావాలి...

పెద్దక్కయ్య సబ్బుతో బాటుంచిన ఉంగరం దొరికిందా?

అమ్మ ఆవాలు డబ్బాలో దాచుకున్న అర్ధరూపాయి కాసు ఏ పులుసులోకో వెళ్ళిపోయిందా?

నాన్నగారి మనీపర్సు వెనక్కు వచ్చిందా?

—ఈ ప్రశ్నలకు సమాధానం కావాలంటే —వెండి తెరపై చూడక్కర్లేదు. మన మన అలవాట్లనే మనం ఒక్కసారి చూసుకోవాలి. మామూలుగా మన ఇళ్ళల్లో ఇలాటి రభస జరగని రోజు అరుదు. పుస్తకాల్లో రూపాయి నోట్లు, పరుపుల క్రింద పుస్తకాలు, కోటు జేబులో సైకిలూ, తలగడలో కుట్టుసూది, డాబామీద చెప్పులు, చూరులో పెన్సిళ్ళు, గోడమీద మజ్జిగ లెక్కలు, కేలెండరు వెనకాల ముఖ్యమైన అడ్రసులు ఇలాటి అపశ్రుతులు మనకు అలవాటే.

ప్రతివస్తువుకు ఒకచోటు అని నిర్ణీతంగా లేకపోవడం వల్లా — అథవా అలావున్నా, తీసిన చోట వుంచకపోవడంవల్లా నలుగురున్న ఇళ్ళల్లో ఎంతో అవస్థగా వుంటుంది. అందులోనూ కొత్తస్థలం తక్కువ వున్న వారయితే బాధ వర్ణనాతీతం. కాబట్టి పిల్లలుండి పెద్దవారిదాకా దువ్వెన ఇక్కడ వుండాలి. చెప్పులు ఆమూల, కంచాలు ఆ షెల్ఫులో, బట్టలు దండెం మీద, పుస్తకాలు అలమారులో—అని నిర్ణయించుకోవాలి.

ఎంత చిన్న ఇల్లు అయినా (ఇంటిలో వాటా అయినా) ఇదేమంత కష్టం కాదు. అలా నిర్ణయించుకున్న తర్వాత ఆయా వస్తువులను తీసుకుని వాడుకున్న తర్వాత, ఏమాత్రం బద్ధకించక ఆవస్తువుని దానిచోటుకు చేర్చడం అందరికీ లాభదాయకం.

కొంత అలవాటయేదాక ఇది కష్టమనిపించినా ఇందుమూలంగా—కావలసిన వస్తువు కావలసిన సమయానికి దొరక్కపోవడం, బోలెడు కాలం వృథా అవడం, అనవసరంగా మాటలు పెరగడం లాటి చిన్నచిన్న ఇబ్బందులన్నీ తొలగిపోతాయి. ఇల్లు చూడడానికి శుభ్రంగా వుంటుంది. ఇంట్లోని వారు సదా ఏదో అన్వేషణలో వుండటం మానేసి, కళకళలాడుతూ ఎవరిపనులు వారు చూచుకుంటూ వుంటారు.

"ఒక మనిషి 60 ఏళ్లు జీవిస్తే అందులో 20 ఏళ్ళు నిద్రపోతాడు; 14 ఏళ్ళు పని చేస్తారు; 5 ఏళ్ళు ప్రయాణం చేస్తాడు; 4 ఏళ్ళు చదువుతాడు; 5 ఏళ్ళు తింటుంటాడు; 3 ఏళ్ళు జబ్బుతో పడకమీద వుంటాడు; మిగతా 9 ఏళ్ళు బస్సుస్టాప్‌లల్లో నిల్చోవడం, బాతాఖానీ వేయడం లాటి పనులకు సరిపోతాయి—" అని పాశ్చాత్య డాక్టరాయన లెక్క కట్టాడు.

వస్తువుల్నిలా తారుమారుగా వుంచుకుని, వాటిని వెతకడానికి జీవితంలో ఎంతకాలం వ్యయమవుతుందో?

కనీసం ఒక్కసంవత్సరం — అని నా అంచనా!! ★




## గోధుమరవ్వ పొంగలి

కావలసిన సామానులు: పెసరపప్పు 1/4 పడి, నెయ్యి 10 పలాలు, గోధుమరవ్వ ½ పడి, పసుపుపొడి 1/16 పలం, జీలకర్ర 1/4 పలం, మిరియాలు ½ పలం, ఉప్పు ½ పలం, తురిమిన కొబ్బరి 8 పలాలు (ఒకపడి అంటే మానిక; లేక శేరు)

చేయువిధము: పెసరపప్పు ఓ ఇరవై నిమిషాలు నానబెట్టాలి. తరువాత ఒక గుడ్డలో వడియగట్టి అరగంట ఎండబెట్టాలి. పిమ్మట తిరగలిలో వేసి, సన్నని రవ్వలాగ విసురుకోవాలి. బాణలిలో నెయ్యి వేసి, కాగనిచ్చి, అందులో గోధుమరవ్వపోసి ఎర్రగా వేయించాలి. తరువాత ఎండబెట్టిన పెసరరవ్వతోపాటు గోధుమరవ్వకూడా వేసి కలిపి, అనపడినీటిలో ఉప్పువేసి ఈ రవ్వలు కూడా పోసి వుడకబెట్టాలి. అన్నంలాగ అయినతర్వాత పసుపుపొడి, జీలకర్ర, మిరియాలపొడి వేసి కలపాలి. పాత్రను క్రిందికి దించినతర్వాత తురిమినకొబ్బరి వెయ్యాలి. ఇష్టమున్నవారు కొబ్బరి వేయుటకు బదులు ఐదుపలాలు జీడిపప్పు నేతిలో వేయించి కలుపుకోవచ్చును.

చిత్తూరు టి. భూమాదేవి.